
# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 02 | సంచిక: 103 | పేజీలు: 4 | వెల: 4/- | బుధవారం 06, నవంబర్ 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి



3లో..


**శంషాబాద్ ఎయిర్‌పోర్టు కాలనీ హనుమాన్ దేవాలయంలో నవగ్రహ విగ్రహాల ధ్వంసం...**

# దేశానికి నమూనా తెలంగాణ కులగణన..

## నేటి నుంచి కులగణన

- రాష్ట్రవ్యాప్తంగా ఏకకాలంలో నిర్వహణ ఈ నెల 30 వరకు
- కొనసాగింపు సర్వేలో పాల్గొననున్న 85 వేల మంది ఎన్యూమరేటర్లు
- 36,559 మంది ప్రాథమిక పాఠశాలల ఎస్‌జిటి ఉపాధ్యాయులు
- 3414 మంది ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు
- మిగతా వారిలో ప్రభుత్వ మినిస్టీరియల్ ఉద్యోగులు
- సర్వే పూర్తయ్యే వరకు ప్రైమరీ స్కూళ్లకు ఒంటిపూట బడులు

**హైదరాబాద్, నవంబరు 5 (నమస్తే ఉదయం):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతున్న కులగణ న కార్యక్రమం బుధవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఏకకాలంలో ప్రారంభం కానున్నది. కులగణన సర్వే బాధ్యతలు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు అప్పగించగించ దంతో సర్వే పూర్తయ్యేవరకు ఒంటిపూట మాత్రమే పనిచేయనున్నాయని ప్రభుత్వం ప్రకటించింది. ఉదయం 9 గం టల నుంచి మధ్యాహ్నంఒంటి గంట వరకు పాఠశాలలు పని చేయనున్నాయి. ఆ తర్వాత కులగణన మిగతా.. 2లో






## సామాజిక న్యాయం రాహుల్ ఆశయం

- రాహుల్ మాట ప్రకారం కులగణన
- కులగణన సదస్సులో సిఎం రేవంత్ వ్యాఖ్య

**హైదరాబాద్,నవంబర్5(నమస్తే ఉదయం):** భారత్ జోడో యాత్ర ఎంతో మందిని కదిలించిందని కులగణన సంప్రదింపుల సమావేశంలో రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం కులగణన చేస్తున్నామని అన్నారు. ఇందిరా గాంధీ 'గరీబ్ హఠావో' అనే నినాదంతో చరిత్రలో నిలిచారని సీఎం గుర్తుచేశారు. ఇప్పుడు రాహుల్ సామాజిక న్యాయం పేరుతో ఇచ్చిన పిలుపుతో ముందుకు కదులుతున్నామని అన్నారు. ప్రస్తుతం తెలంగాణలో కులగణన చారిత్రకం కాబోతోందని, రాహుల్ గాంధీ నేతలకు మాట ఇస్తే అది శాసనమని రేవంత్ చెప్పారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణలో కులగణనపై ముందుకెళ్తున్నామని, మిగతా.. 2లో

## భవిష్యత్తులో దేశవ్యాప్తంగా చేపడతాం.. కులగణన కేవలం కులాల గణన కాదు

- కుల వివక్ష, అసమానతను
- ఎదుర్కొంటున్నవారి అభివృద్ధికి సాధనం
- ఈ వివరాలతో రాబోయే తరాల భవిష్యత్తుకు, పాలనా విధానానికి రూపకల్పన చేస్తాం
- దేశంలో తీవ్ర స్థాయిలో కుల వివక్ష ఉంది
- అనేక మంది జీవితాలను నాశనం చేస్తోంది
- కులగణన పేరు చెబితేనే ప్రధాని మోడీ విమర్శలు
- దేశానికి ఆదర్శంగా నిలవబోతున్న తెలంగాణ కులగణన
- దీనిపై సవాల్‌కు మోదీ ముందుకు రావట్లేదేం?
- హైదరాబాద్ సదస్సులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ వ్యాఖ్యలు
- బీసీలకు న్యాయమైన రిజర్వేషన్లు అందిస్తాం
- కులగణన మా ప్రభుత్వ బాధ్యత: సీఎం రేవంత్

**హైదరాబాద్, నవంబరు 5 (నమస్తే ఉదయం):** తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న కులగణన.. దేశానికే ఒక నమూనా కానుందని ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నారు. ఇక్కడ చేపట్టే కులగణనలో ఏమైనా లోటుపాట్లు జరిగితే.. దేశ వ్యాప్తంగా కులగణన నిర్వహించేటప్పుడు వాటిని సరి చేసుకుంటామని చెప్పారు. ఈ కులగణన ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య సంభాషణలాగా ఉండాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం కులగణన కార్యక్రమం చేపట్టడం పట్ల తాను గర్వపడుతున్నానని, రాష్ట్ర నాయకత్వాన్ని అభినందిస్తు న్నానని చెప్పారు. మంగళవారం టీపీసీసీ ఆధ్వర్యంలో బోయిన్‌పల్లిలోని గాంధీ ఐడియాలజీ సెంటర్‌లో కులగణనపై నిర్వహించిన సంప్రదిం పుల సదస్సుకు రాహుల్‌గాంధీ హాజరయ్యారు. వివిధ సంఘాలు, వర్గాల నుంచి కులగణనపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం సదస్సునుద్దేశించి రాహుల్ మాట్లాడుతూ.. మిగతా.. 2లో





## ఏకపక్షంగా ఆస్తుల స్వాధీనం కుదరదు

- అన్ని ఆస్తులను సమాజ ఆస్తులుగా గుర్తించలేం
- సుప్రీం కోర్టు ధర్మాసనం చారిత్రక తీర్పు

**న్యూఢిల్లీ,నవంబర్5(నమస్తే ఉదయం):** ఏకపక్షంగా వ్యక్తుల ఆస్తులను స్వాధీనం చేసుకునే హక్కు ప్రభుత్వాలకు లేదని, ప్రైవేటు ఆస్తుల స్వాధీనం విషయంలో సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పును వెలువరించింది. మిగతా.. 2లో

## ఆహార కల్తీని ఉపేక్షించబోం..

- ప్రజల ప్రాణాలతో చెలగాటం వద్దు
- ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్,నవంబర్5 (నమస్తే ఉదయం):** ఆహారాన్ని కల్తీ చేసేందుకు ప్రయత్నిస్తే ఎట్టి పరిస్థితుల్లో వదలబోమని.. కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ హెచ్చరించారు. మిగతా.. 2లో






## అంగన్ వాడీలకు మంత్రి సీతక్క శుభవార్త

- టీచర్లు, హెల్పర్లకు ఒక్కొక్కరికి రెండు చీరల చొప్పున పంపిణీ

**హైదరాబాద్, (నమస్తే ఉదయం):** పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క అంగన్ వాడీలకు శుభవార్త చెప్పారు. అంగన్ వాడీ టీచర్లు, హెల్పర్లకు బహుమతులు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 35,700 అంగన్ వాడీ కేంద్రాల్లోపని చేస్తున్న టీచర్లు, హెల్పర్లకు ఒక్కొక్కరికి రెండు చీరల చొప్పున పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర సచివాలయంలో అధికారులతో సీతక్క సమీక్ష నిర్వహించారు. క్వాలిటీ మిగతా.. 2లో

## ఇంటర్ పరీక్ష ఫీజుల తేదీ ప్రకటన

**హైదరాబాద్,(నమస్తే ఉదయం):** ఇంటర్ ఎగ్జామ్ ఫీజు తేదీలు షెడ్యూల్ వచ్చింది. ఈ నెల 6వ తేదీ నుంచి 26వ తేదీ వరకు విద్యార్థులు ఫీజు చెల్లించాలి. రూ. 100 ఆలస్య రుసుంతో నవంబర్ 27 నుంచి డిసెంబర్ 4వ తేదీ వరకు చెల్లించొచ్చు. రూ. 500 ఆలస్య రుసుంతో డిసెంబర్ 5 నుంచి 11 వరకు, రూ. 1000 ఆలస్య రుసుంతో డిసెంబర్ 12 నుంచి 18 వరకు, రూ. 2 వేల ఆలస్య రుసుంతో డిసెంబర్ 19 నుంచి 27 వరకు చెల్లించే అవకాశం కల్పించారు. ఫస్టియర్ జనరల్ కోర్సులకు రూ. 520, వొకేషనల్ కోర్సులకు రూ. 750, సెకండియర్ జనరల్ ఆర్ట్స్ కోర్సులకు రూ. 520, సైన్స్, వొకేషనల్ కోర్సులకు రూ. 750గా ఫీజు నిర్ధారించారు.

## కాంగ్రెస్ పాలనలో గురుకులాల్లో 36 మంది మృతి

- ఏడు నెలల్లో 600 మందికి ఫుడ్ పాయిజనింగ్
- గురుకుల పాఠశాలల్లో కనీస వసతులు మృగ్యం
- ప్రభుత్వం తీరుపై మండిపడ్డ హరీష్ రావు

**హైదరాబాద్,నవంబర్ 5(నమస్తే ఉదయం):** ఇప్పటి వరకు ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్లలో 36 మంది విద్యార్థులు వివిధ కారణాలతో చనిపోయారని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. 36 మంది విద్యార్థుల మరణాలు అంటే చిన్న విషయం కాదన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలన్నారు. దాదాపు 600 మంది విద్యార్థులు ఈ ఏడు నెలల్లో ఫుడ్ ఫాయిజనింగ్ బారిన పడ్డారని.. అంతే కాకుండా పాములు, ఎలుకల కాట్లకు గురవుతున్నారన్నారు. నిమ్స్ ఆస్పత్రిలో మిగతా.. 2లో



## ఆరు గ్యారెంటీలపై సమాధానం చెప్పండి - బండి సంజయ్

**హైదరాబాద్ (నమస్తే ఉదయం):** రాహుల్ గాంధీకి ఆరు గ్యారంటీలపై సమాధానం చెప్పే దమ్ముందా అని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ సూటిగా ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టి కులగణన సంప్రదింపుల సమావేశా నికి రాహుల్ హాజరు కానున్నారు. ఈ సందర్భంగా ఆయన రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రుద్రంగిలో మీడియాతో మాట్లాడారు. ఏం సాధించాని మహారాష్ట్ర ఎన్నికల్లో తెలంగాణ కాంగ్రెస్ యాడ్స్ ఇస్తుందన్నారు. కాంగ్రెస్ అగ్రనేత అల్లుడి కోసమే మూసీ పునరుజ్జీవం చేపడుతున్నారని విమర్శించారు. రూ.15 వేల కోట్లు ఖర్చయ్యే ప్రాజెక్టుకు లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తున్నారని మండిపడ్డారు. శంషాబాద్‌లో ఆంజనేయస్వామి ఆలయంపై దాడి అమానుషమన్నారు. తక్షణమే దుండుగలను అరెస్ట్ చేయాలన్నారు.



## 25 నుంచి పార్లమెంట్ సమావేశాలు

- కేంద్రమంత్రి కిరణ్ రిజిజు వెల్లడి

**న్యూఢిల్లీ,నవంబర్5(నమస్తే ఉదయం):** పార్లమెంట్ శీతాకాల సమావేశాలు నవంబర్ 25 నుంచి ప్రారంభం కానున్నాయి. డిసెంబర్ 20 వరకు కొనసాగనున్నాయి. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మంగళవారం వివరాలు వెల్లడించారు. ఈ సెషన్‌లో భాగంగా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహిస్తామని మంత్రి తెలిపారు.



సంవిధాన్ సదన్ (పార్లమెంట్ పాత భవనం) సెంట్రల్ హాల్ ఇందుకు వేదికకానుంది. ప్రస్తుతం మహారాష్ట్ర, ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలపై అన్ని పార్టీలు దృష్టి సారించాయి. నవంబర్ 23న ఫలితాలు మిగతా.. 2లో

## ఆటో డ్రైవర్లు ఆ రోజు దొంగల మాటలు నమ్మి మోసపోయారు

- ఆటో డ్రైవర్లూ ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి
- కాంగ్రెస్ ప్రభుత్వంతో అన్ని వర్గాల్లోనూ ఆందోళన
- ఆటో డ్రైవర్ల మహాధర్నాలో కేటీఆర్ విమర్శలు




**హైదరాబాద్,నవంబర్5 (నమస్తే ఉదయం):** మార్పు, మార్పు అనుకుంటూ అందరి కొంపలు పుచ్చుకున్నారు... ఈ కాంగ్రెసోళ్లు అని రేవంత్ రెడ్డి సర్కార్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. ఆటో డ్రైవర్లు కూడా ఆత్మహత్య చేసుకునే దుస్థితి వచ్చిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితిని తీసుకొచ్చింది. దాదాపు ఆరున్నర లక్షల మంది ఆటోడ్రైవర్ల పరిస్థితి చాలా దయనీయంగా ఉందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరా పార్క్ వద్ద ఆటో డ్రైవర్ల మహాధర్నాలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఆటోడ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తుందని ఎన్నడూ అనుకోలే దన్నారు. గత పదేళ్లలో కేసీఆర్ హయాంలో అభివృద్ధి ఫలాలు అనుభవించామని రోజుకు దాదాపు రూ. 2 వేలు సంపాదించే పరిస్థితి ఉండేదని ఆటో డ్రైవర్లు చెప్పారు. ఇప్పుడు రూ. 200 నుంచి రూ. 300 కూడా సంపాదించలేని పరిస్థితి వచ్చిందని ఆటో డ్రైవర్లు ఆవేదన చెందుతున్నారు. గతేడాది రాహుల్ గాంధీ వచ్చి ఆటో ఎక్కి ఆటో డ్రైవర్ల సమస్యలు తీరుస్తానని రంగుల కల మిగతా.. 2లో



## 2050 విజన్‌తో వరంగల్ మాస్టర్ ప్లాన్ సిద్ధం

- యుద్ధప్రాతిపదికన వరంగల్ ఎయిర్ పోర్ట్ పనులు
- వరంగల్ అభివృద్ధిపై విస్తృత స్థాయి సమావేశం
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాలు, వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్,(నమస్తే ఉదయం):** గొప్ప చారిత్రిక నేపథ్యం ఉన్న వరంగల్ నగర అభివృద్ధికి భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా 2050 జనాభాను దృష్టిలో పెట్టుకొని రూపొందించిన మాస్టర్ ప్లాన్ తుది దశకు చేరుకుందని త్వరలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మాస్టర్ ప్లాన్‌ను విడుదల చేస్తారని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాలు , వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

మంగళవారం హైదరాబాద్‌లోని మిగతా.. 2లో

## కాంగ్రెస్ పాలనలో గురుకులాల్లో 36 మంది మృతి

(మొదటి పేజీ తరువాయి)

చికిత్స పొందుతున్న గురుకుల పాఠశాల బాలికలను హరీష్‌రావు మంగళవారం పరామర్శించారు. కొమరం భీం జిల్లా వాంకిడి మండల గిరిజన బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌లో ఫుడ్‌పాయిజన్‌తో 60 మంది బాలికలు అస్వస్థతకు గురవగా.. వారిలో ముగ్గురు విద్యార్థినిల పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. చికిత్స పొందుతున్న విద్యార్థినిల్లో ఒకరు వెంటీలేటర్‌పై చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. ధైర్యంగా ఉండాలని విద్యార్థినిల తల్లిదండ్రులకు చెప్పానన్నారు. గత పదకొండు నెలల కాంగ్రెస్ పాలనలో తల్లిదండ్రుల నమ్మకాన్ని పోగొట్టే విధంగా ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్లలో పరిస్థితులు దిగజారిపోయాయని మండిపడ్డారు. గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాలన కల్పనలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. కరెంట్ షాక్‌లు కూడా కామన్ అయిపోయాయన్నారు. ఇటీవలనే మెదక్ హవేలీ ఘన్ పూర్ బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌లో పిల్లలకు కరెంట్ షాక్ తగిలి హాస్పిటల్‌లో చేరాల్సి వచ్చిందన్నారు. ఈ విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినప్పటికీ దున్నపోతు మీద వాన పడ్డట్లు సర్కార్ వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. సీఎం, మంత్రులు మహారాష్ట్ర ,ఝార్ఖండ్ ఎన్నికల బిజీగా ఉన్నారని.. రెసిడెన్షియల్ స్కూళ్ల పై పట్టించుకునే తీరిక వారికి లేదన్నారు. రెసిడెన్షియల్ ప్రభుత్వ పాఠశాలల్లో పరిస్థితిపై అప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం కాదు.. శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. 36 మంది రెసిడెన్షియల్ విద్యార్థుల మరణాలు ప్రభుత్వం చేసిన హత్యలే అని ఆరోపించారు. ఈ మరణాలపై ప్రభుత్వంలో ఏ స్థాయిలోనూ సమీక్షలు జరగడం లేదన్నారు. కేసీఆర్ హయాంలో 1023 ప్రభుత్వ గురుకులాలు ఏర్పాటు అయ్యాయని తెలిపారు. ప్రతి విద్యార్థిపై సంవత్సారానికి లక్షా 20 వేల రూపాయలు కేసీఆర్ వెచ్చించారని తెలిపారు. కేసీఆర్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఎవరెస్టు స్థాయికి పెంచితే.. రేవంత్ రెడ్డి రెసిడెన్షియల్ స్కూళ్లలో ఎలుకలు విద్యార్థులను కరిచే స్థాయికి తీసుకుపోయారని ఎద్దేవా చేశారు. విద్యార్థులు జబ్బు పడితే కనీస మందులు అందుబాటులో లేవన్నారు. విద్యార్థులు పడుకునేందుకు కనీసం మంచాలు లేవన్నారు. రెసిడెన్షియల్ స్కూళ్లకున్న పేరును పాడు చేయొద్దని హరీష్‌రావు పేర్కొన్నారు.

## అంగన్ వాడీలకు మంత్రి సీతక్క శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

చీరలు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అంగన్ వాడీ సిబ్బందికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు.

అమ్మలాగా చిన్నారుల భవిష్యత్‌ను తీర్చిదిద్దుతున్న అంగన్ వాడీ టీచర్లు, హెల్పర్లను కొనియాడారు. ఆర్థిక సమస్యలతో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని మంత్రి వివరించారు. అయినప్పటికీ అంగన్ వాడీ సమస్యలన్నిటికీ పరిష్కారం చూపిస్తామని పేర్కొన్నారు. రిటర్మెంట్ బెనిఫిట్స్ సాంకేతిక సమస్యలతో ఆలస్యం అయ్యాయని ఎవరు బాధ పడాల్సి అవసరం లేదన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ పై పది రోజుల్లో జీవో వస్తుందని ప్రకటించారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్ వాడీ కేంద్రాలకు సొంత బిల్డింగ్‌లు నిర్మిస్తామని తెలిపారు.

అంగన్ వాడీలకు ఉచిత విద్యుత్‌ను ఇస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తామని చెప్పారు. తెలంగాణలో విద్యావ్యవస్థను బలోపేతం చేస్తామని వివరించారు. 16 ఏళ్ల తర్వాత పాఠశాల, వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు కాస్మొటిక్ ఛార్జీలు, ఏడేళ్ల తర్వాత డైట్ ఛార్జీలను 40% పెంచినట్లు మంత్రి గుర్తు చేశారు.అంతర్జాతీయ స్థాయిలో విద్యార్థులందరికీ విద్యను అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తుందని పేర్కొన్నారు. విద్యావేత్తలు ఉంటే కుటుంబం, గ్రామం, సమాజం అభివృద్ధి బాటలో పయనిస్తుందని చెప్పారు.

వసతి గృహాల్లో ఉండే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకుని, ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారని గుర్తు చేస్తున్నారు. గిరిజన విద్యార్థులను అన్ని రకాలుగా ప్రోత్సహిస్తామన్నారు. తాను ఏ శాఖలో ఉన్నా తన మనసు గిరిజన సంక్షేమం పరితపిస్తుందని పేర్కొన్నారు. తన ప్రాణం ఆదివాసీ, గిరిజనులు, చెంచుల గురించి కొట్టుకుంటుందని వివరించారు. ఉన్నత విద్యాసంస్థల్లో సీట్లు సంపాదించిన పలువురు విద్యార్థులకు మంత్రి సీతక్క ల్యాప్ టాప్‌లు అందజేశారు.



## కొత్తకోట మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఏర్పాటు

**కొత్తకోట, నవంబర్ 5(నమస్తే ఉదయం):** కొత్తకోట మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం నూతన కమిటీని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవ ఎన్నుకోవడం జరిగిందని అన్నారు.అధ్యక్షులు గా కే.కృపయ్య,ఉపాధ్యక్షులుగా జే.శ్రీను, కార్యదర్శిగా వి శ్రీనివాసులు, సహాయ కార్యదర్శిగా ఆర్ రమేష్, కోశాధికారగా ఎండి మగ్బుల్, కమిటీ సభ్యులుగా మద్దిలేటి,కొండన్న, కే మన్నెమ్మ, జే పద్మ,రాజేశ్వరి,సలహాదారులుగా నోవేల్, జాజుల రమేష్,జాన్సన్, ను ఏకగ్రీవంగా ఎన్నోకోడం జరిగిందని సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కే వెంకటయ్య, ఆనంద్ రాజు, కురుమన్న,శివ, లక్ష్మీ,శిరీష, సరళ,భాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి కులగణన

(మొదటి పేజీ తరువాయి)

సర్వే కార్యక్రమం కొనసాగనున్నది. ఇందులో 85 వేల మంది పాల్గొననుండగా, అందులో 36,559 మంది ప్రాథమిక పాఠశాలలకు చెందిన ఎస్‌జిటి ఉపాధ్యాయులు, 3414 మంది ప్రాథమిక పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు కాగా మిగతా వారిలో ప్రభుత్వ మినిస్ట్రీయల్ ఉద్యోగులు ఈ సర్వేలో పాల్గొనున్నారు. అయితే ఈ సర్వే నుంచి ప్రా థమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు మినిహాయిం పు ఇచ్చింది.

### పార్ట్-1లో యజమాని, కుటుంబసభ్యులు

ఇంటింటికీ సమగ్ర సర్వే (సామాజిక, ఆర్థిక, విద్య, ఉపా ధి, రాజకీయ, కులాల సర్వే)కులగణనను సంబంధించిన ప్రశ్నావళిని ప్రభుత్వం విడుదల చేసింది. మొత్తం 56 ప్రధాన ప్రశ్నలతో పాటు 19 అనుబంధ ప్రశ్నలతో కలిపి మొత్తం 75 ప్రశ్నలను ఖరారు చేసింది. పార్ట్-1లో యజమాని, కుటుంబ సభ్యుల వ్యక్తిగత వివరాలకు సంబంధిం చి 58 ప్రశ్నలుండగా పార్ట్-2లో కుటుంబ వివరాలకు సం బంధించి 17 ప్రశ్నలున్నాయి. మొత్తం 7 పేజీల్లో వీటిని పూరించాల్సి ఉంటుంది. కుటుంబ యజమానితో పాటు కుటుంబంలోని సభ్యుల వ్యక్తిగత వివరాలను ప్రభుత్వం సేకరించనుంది. పార్ట్-1లో వ్యక్తిగత వివరాల్లో మతం, సామాజిక వర్గం, కులం, ఉప కులంతో పాటు మాతృభా ష, వైవాహిక స్థితి, పాఠశాల రకం, విద్యార్హత, ఉద్యోగం, ఉపాధి, కుల వృత్తి, వార్షిక ఆదాయం, ఐటి రిటర్న్, స్థిరాస్తులు, ధరణి పాసుబుక్ నెంబర్, రిజర్వేషన్‌తో పొందిన ప్రయోజనాలు, గత ఐదేళ్లలో ప్రభుత్వం నుంచి లబ్ధిపొందిన సంక్షేమ పథకాల పేర్లు, రాజకీయ నేపథ్యం, వలస వివరాలను సేకరిస్తారు.

### కుటుంబ వివరాలు పార్ట్-2లో నమోదు

కుటుంబ వివరాలు పార్ట్-2లో నమోదు చేస్తారు. ఇందులో గత ఐదేళ్లలో తీసుకున్న రుణాల వివరాలు, పశుసంపద, స్థిరాస్తి, చరాస్తి వివరాలు, రేషన్ కార్డు నెంబర్, నివాస గృ హం రకం, మరుగుదొడ్డి, గ్యాస్ కనెక్షన్ వివరాలు తెలపా ల్సి ఉంటుంది. ఆధార్ వివరాలు తప్పనిసరి కాదని ఇం దులో స్పష్టం చేశారు. సమగ్ర కుటుంబ సర్వే లాంటి ప్రశ్నలనే ప్రభుత్వం ఇందులో పొందుపరిచింది.

# 2050 విజన్‌తో వరంగల్ మాస్టర్ ప్లాన్ సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్.సి.హెచ్.ఆర్.డీ.లో వరం గల్, హన్మకొండ జిల్లాల అభివృద్ధి కార్యక్రమాలపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్య మంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఆయా జిల్లాల ప్రజాప్రతి నిధులు, అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన మాస్టర్ ప్లాన్, వరంగల్ ఇన్నర్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్, భద్రకాళి టెంపుల్ అభివృద్ధి, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, మెగా టెక్స్‌టైల్ పార్క్, మామునూరు ఎయిర్‌పోర్ట్, ఎకో టూరిజం తదితర అంశాలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హైదరాబాద్ నగరానికి ధీటుగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి పరచాలన్న కృతనిశ్చయంతో వరంగల్ నగర అభివృద్ధిపై గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ఎన్నో సంవత్స రాలుగా పెండింగ్‌లో ఉన్న వరం గల్ మాస్టర్ ప్లాన్‌ను తమ ప్రభుత్వం కొలిక్కి తీసుకువచ్చిందని అన్నారు.

అభివృద్ధి పనుల వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ఇన్నర్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్‌కు అవసరమైన భూసేకరణను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

41 కిలోమీటర్ల పరిధి ఉన్న వరంగల్ ఔటర్ రింగ్ రోడ్డును మూడు దశల్లో చేపట్టాలని మొదటి దశలో 20 కిలో మీటర్లు, రెండవ దశలో 11 కిలోమీటర్లు, మూడవ దశలో 9 కిలోమీటర్లు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. హైదరాబాద్ మినహా రాష్ట్రంలో మరె క్కడా ఎయిర్‌పోర్ట్ లేదని వరంగల్ జిల్లాలో ఎయిర్ పోర్ట్ రాబోతోందని, వీలైనంత త్వరగా ఎయిర్‌పోర్ట్ పనులను ప్రారంభించి ఏడాదిలోపు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన కార్యా చరణను రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

382 ఎకరాల పరిధిలో ఉన్న చారిత్రాత్మకమైన భద్రకాళి చెరువులో పేరుకుపోయిన పూడికను తీయాలని, ఇందుకు సంబంధించిన పనులను రేపటినుంచే మొదలు పెట్టాలని, ప్రజలకు ఇబ్బంది లేకుండ చెరువును ఖాళీ చేయాలని అధికారులకు సూచించారు . ఈ చెరువు 40 శాతం గుర్రపుడెక్కతో నిండిపోయిందన్నారు. మెగా టెక్స్ టైల్ పార్క్ లో ఏర్పాటు చేసిన కంపెనీలు తప్పనిసరిగా స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను వీలైనంత త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య, శాసనసభ్యులు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కె.నాగరాజు, నాయిని రాజేందర్ , ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, సిఎం ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, ఎం.ఎ.యూ.డి. ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిశోర్, రోడ్లు, భవనాల కార్యదర్శి హరిచందన, హనుమకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు సత్య శారద, పి. ప్రావీణ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏకపక్షంగా ఆస్తుల స్వాధీనం కుదరదు

(మొదటి పేజీ తరువాయి)

ప్రైవేటు యాజమాన్యంలోని అన్ని ఆస్తులను ఉమ్మడి ప్రయోజనం కోసం ప్రభుత్వాలు స్వాధీనం చేసుకోవడానికి వీలులేదని తేల్చిచెప్పింది. ఈ మేరకు 8:1 మెజారిటీతో సుప్రీంకోర్టు ఈ తీర్పు ఇచ్చింది. అయితే కొన్ని కేసుల్లో మాత్రం మినహాయింపు ఉంటుందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రైవేటు వ్యక్తుల ఆస్తులను సమాజ వనరుగా పరిగణించొచ్చా అన్న కీలక కేసుపై కొద్దినెలల క్రితం ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని తొమ్మిది మంది సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ఏ ప్రైవేటు ఆస్తి సమాజ వనరు కాదు.. అన్ని ప్రైవేటు ఆస్తులూ సమాజ వనరులే.. ఈ రెండు పరస్పర భిన్నమైన విధానాలు. వీటిపై ప్రస్తుత ప్రైవేటీ కరణ, జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సమకాలీన వ్యాఖ్యానం చేయాల్సిన అవసరం ఉందని ధర్మాసనం అభిప్రాయపడింది. 1950లో భారతదేశాన్ని దృష్టిలో ఉంచుకొని ఇప్పుడు వ్యాఖ్యానం చేయకూడదు. అప్పుడు జాతీయాకరణ జరుగుతోంది. ఇప్పుడు పెట్టుబడుల ఉపసంహరణ జరుగుతోంది. ప్రైవేటు పెట్టు బడులు ఉన్నాయి. ఇది పరివర్తన. కాబట్టి న్యాయస్థానం వ్యాఖ్యానం కొత్తగా ఉండాలి. ప్రస్తుత భారత్‌కు అను గుణంగా ఉండాలి. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోవాలని ధర్మాసనం పేర్కొంది. తాజాగా ఈ వ్యాఖ్యలను పునరుద్ఘాటిస్తూ దీనిపై తీర్పు వెలువరించింది. అలాగే కోల్‌కతాలో పార్కు నిర్మాణం కోసమంటూ స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ ఓ వ్యక్తి ఆస్తిని స్వాధీనం చేసుకున్న కేసులోనూ సుప్రీం తీర్పునిస్తూ.. చట్టప్రకారం మున్సిపల్ కార్పొరేషన్ నష్టపరిహారం చెల్లించినా సరైన పద్ధతులు మాత్రం పాటించలేదు. వ్యక్తుల ఆస్తి హక్కును ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించినప్పటికీ రాజ్యాంగం తగిన రక్షణ కల్పించింది. నిర్బంధ స్వాధీనాలు, హడావుడి నిర్ణయాలు, న్యాయబద్ధంగాలేని పరిహారాల కారణంగా పౌరులు నష్టపోవడానికి చట్టం అనుమతించబోదని ధర్మాసనం తెలిపింది. ఆస్తి స్వాధీనం విషయాన్ని ముందుగా తెలియజేయడం, తగినంత సమయం ఇవ్వడం, అభ్యంతరాలు స్వీకరించడం, వాటిని పరిష్కరిం చడం, పునరావాసం కల్పించడం, ప్రజాప్రయోజనం కోసమేనని వివరించడం వంటివన్నీ ప్రభుత్వాలు చేయాల్సి ఉంటుందని పేర్కొంది.

## సామాజిక న్యాయం రాహుల్ ఆశయం

(మొదటి పేజీ తరువాయి)

కులగణన చేసి తెలంగాణ దేశంలో ఆదర్శంగా రాష్ట్రంగా నిలవబోతోందని సీఎం రేవంత్ రెడ్డి తన ప్రసంగంలో చెప్పారు.

సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉద్యోగ, ఉపాధి కుల గణన సర్వే ప్రభుత్వం బాధ్యతగా భావించిందన్నారు. పౌరసమాజం నుంచి సూచనలు తీసుకోవడానికి రాహుల్ గాంధీ ఇక్కడకు రావడం గొప్ప విషయమని, ఈ నిర్ణయం తీసుకోవాలంటే గుండె ధైర్యం కావాలన్నారు. సామాజిక బాధ్యత, సమాన అవకాశాలు ఇవ్వాలన్న ఆలోచనతో రాహుల్ గాంధీ ఇక్కడకు వచ్చారని, మాటలు కాదు చేతలతో చూపాలన్నది రాహుల్ గాంధీ ఆలోచన అని ఆయన వ్యాఖ్యానించారు. విద్య, వైద్యం, ఉద్యోగం, సామాజిక న్యాయం ప్రజలకు అందించాలని రాహుల్ గాంధీ అడుగు ముందుకు వేశారని, రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నెరవేర్చడమే మన కర్తవ్యమన్నారు. ఇటీవల నిర్వహించిన గ్రూప్ 1 పరీక్షలో 31,383 మంది మెయిన్స్ కు ఎంపికయ్యారని, ఇందులో ఓసీలు-3076 (9.8శాతం), ఈడబ్ల్యూఎస్- 2774 (8.8శాతం), ఓబీసీలు-17,921(57.11శాతం), ఎస్సీలు-4828 (15.3శాతం), ఎస్టీలు-2783 (8.8శాతం) అని ఆయన తెలిపారు. ఇది మా చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన తెలిపారు. మనది రైజింగ్ తెలంగాణ అని ఆయన వ్యాఖ్యానించారు. దేశానికి రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను అమలు చేయడం మన కర్తవ్యమన్నారు. కులగణన పూర్తి చేసి బీసీలకు న్యాయంగా అందాల్సిన రిజర్వేషన్లు అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఉద్ఘాటించారు. కులగణనను 2025 జనగణనలో పరిగణనలోకి తీసుకోవాలని ఈ వేదికపై తీర్మానం చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌కు రాగా ఆయనకు సిఎం రేవంత్ తదితరులు ఘనంగా స్వాగతంపలికారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 6 నుంచి తెలంగాణలో ప్రారంభించనున్న కుల గణనపై ప్రజలు, మేధావులు, వివిధ సామాజిక వర్గాల వారి సలహాలు, సూచనలు స్వీకరించేందుకు ఆయన ఇక్కడకు వచ్చారు. బోయిన్ పల్లి గాంధీ ఐడియాలజీ సెంటర్‌లో ఈ సదస్సు జరిగింది.

## దేశానికి నమూనా తెలంగాణ కులగణన..

(మొదటి పేజీ తరువాయి)

దేశంలో కులవివక్ష చాలా తీవ్రంగా, లోతుగా ఉందన్నారు. రాజకీయ, న్యాయ, కార్పొరేట్ వ్యవస్థలు సహా అన్ని చోట్లా ఈ వివక్ష ఉందని, దానిని ఎదుర్కొంటున్నవారికి మాత్రమే ఆ బాధ తెలుస్తుందని అన్నారు. అనేక మంది జీవితాలను, ఆత్మవిశ్వాసాన్ని ఇది నాశనం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో కుల వ్యవస్థ, కుల వివక్ష ఉందన్న విషయాన్ని అందరూ అంగీకరిస్తారని, అయితే అది ఏ స్థాయిలో ఉందో లెక్కించి దేశ ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తాను ఈ విషయాన్ని అడిగితే.. దేశాన్ని విభజించే ప్రయత్నం చేస్తున్నానంటూ ప్రధాని మోదీ, బీజేపీ నేతలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. నిజం మాట్లాడితే దేశాన్ని విభజించినట్లా? అని ప్రశ్నించారు. దేశంలోని అన్ని మతాలు ప్రాథమికంగా చెప్పేది సత్యం, అహింస అని, అందుకే దేశంలో కుల వివక్ష ఉందన్న సత్యం బహిర్గతం కావాలని రాహుల్‌గాంధీ అన్నారు. దేశంలో దళితులు, ఆదివాసీలు, ఓబీసీలు, మైనారిటీలు, మహిళలు, ఇతరులు ఎంత మంది ఉన్నారో లెక్కించడంతో పాటు ఆయా వర్గాలకు దేశ సంపద ఏ మేరకు పంపిణీ జరిగిందన్నదీ తెలుసుకోవాలంటున్నామని పేర్కొన్నారు. అలాగే కార్పొరేట్, న్యాయ వ్యవస్థల్లో, ఆర్మీలో ఆయా వర్గాలవారు ఏ మేరకు ఉన్నారు, జనరల్ కేటగిరీలో పేదలు ఎంత మంది ఉన్నారన్నదీ వెలికి తీయాలంటు న్నామని తెలిపారు. కులగణన.. ఎక్స్‌రే లాంటిదని పేర్కొన్నారు. కుల వివక్ష ద్వారా ప్రయోజనం పొందుతున్న వారే.. కుల వివక్ష ఏ మేరకు ఉందన్న సత్యాన్ని ప్రజలు తెలుసుకోకూడదని భావిస్తున్నారని ఆరోపించారు. కుల వివక్షపై సవాల్ చేయడానికి ప్రధాని మోదీ ఎందుకు ముందుకు రావడంలేదని ప్రశ్నించారు. కార్పొరేట్ న్యాయవ్యవస్థ, మీడియా రంగంలో దళితులు, ఆదివాసీలు, బీసీలు ఎంత మంది ఉన్నారో తెలుసుకోవడానికి ప్రధాని ఎందుకు వెనకాడుతున్నారని నిలదీశారు. తాము జాతీయ స్థాయిలో కులగణన చేపడతామని, రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని బద్దలు కొడతామని పార్లమెంటు సాక్షిగా చెప్పానని గుర్తు చేశారు.

### కులగణనలో ప్రశ్నలను ప్రజలే నిర్ణయించాలి

కులగణనలో అడిగే ప్రశ్నలను అధికారులు కూర్చుని నిర్ణయించడానికి తాను వ్యతిరేకమని రాహుల్‌గాంధీ తెలిపారు. కులగణనలో ఏ ప్రశ్నలు అడగాలన్నది ప్రజలే నిర్ణయించాలని అభిప్రాయపడ్డారు. కులగణన కేవలం కులాల గణన మాత్రమే కాదని, వివక్ష, అసమానతలు ఎదుర్కొంటున్నవారి సామాజిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధికి ఇది సాధనంగా మారుతుందని అన్నారు. ఈ కులగణన వివరాలతో పాలనా విధానం, రాబోయే తరాల భవిష్యత్తు రూపకల్పన జరుగుతుందని పేర్కొన్నారు. దేశంలో వివక్ష ఉందన్నది సత్యమని, దేశం ఆర్థికంగా, సంతోషంలో శక్తివంతమైన దేశంగా మారాలంటే కుల వివక్ష ఎంత మేరకు ఉందో, దాని స్వభావమేంటో తెలుసుకోవాల్సి ఉందని అన్నారు. ఈ సత్యం తెలియకుండా ప్రజలకు జవాబుదారీ అయిన రాజకీయ నాయకుడు వారి వద్దకు పోకూడదని రాహుల్ అభిప్రాయపడ్డారు.

### మాట నిలబెట్టుకున్న రాహుల్‌గాంధీ..

రాహుల్‌గాంధీ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి వచ్చిన సందర్భంగా.. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, కుల గణన చేపడుతుందని ప్రకటించారని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క గుర్తు చేశారు. రాహుల్ చెప్పినట్లుగానే కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేపడుతోందని అన్నారు. ఇచ్చినమాటను ఆయన నిలబెట్టుకున్నారని తెలిపారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ, రాహుల్‌గాంధీ ఏ విషయంలోనైనా మాట ఇచ్చారంటే అమలు చేసి తీరతారని అన్నారు. కులగణనతో అది మరోసారి నిరూపితమైందని కొనియాడారు. కులగణన చేపట్టడంద్వారా దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోందన్నారు.

కాగా, కులగణనను 2025 జనగణనలో పరిగణనలోకి తీసుకోవాలని ఈ సదస్సులో తీర్మానాన్ని ఆమోదించారు. సదస్సులో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, మంత్రులు, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సహా 500 నుంచి 600 మంది దాకా కాంగ్రెస్ ప్రముఖులు పాల్గొ పాల్గొన్నారు.

సాయంత్రం 4.45 గంటలకు ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయం చేరుకున్న రాహుల్‌గాంధీకి సీఎం రేవంత్‌రెడ్డి స్వాగతం పలికారు. సదస్సులో పాల్గొన్న అనంతరం రాహుల్ ప్రత్యేక విమానంలో తిరిగి ఢిల్లీకి వెళ్లి పోయారు.

## 25 నుంచి పార్లమెంట్ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడికానున్నాయి. ఆ తర్వాతే ఈ సెషన్ ప్రారంభంకానుంది. ఈ సమావేశాల్లోనే కేంద్రం వక్ఫ్ బిల్లును ప్రవేశపెట్టనుందని తెలుస్తోంది. గత సెషన్‌లోనే కేంద్రం ఈ బిల్లును తీసుకువచ్చింది. అయితే విపక్షాలు దీనిపై తీవ్ర నిరసన వ్యక్తంచేయడంతో కేంద్రం ఒక్క అడుగు వెనక్కి వేసి.. దానిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలనకు పంపింది.

## ఆటో డ్రైవర్లు ఆ రోజు దొంగల మాటలు నమ్మి మోసపోయారు

(మొదటి పేజీ తరువాయి)

చూపించారు. నెలకు వెయ్యి రూపాయలు ఇస్తామన్నారు. ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. మనం మంచి కార్యక్రమాలకు వ్యతిరేకం కాదు. మహాలక్ష్మి పేరుతో మహిళలకు రూ. 2500 ఇస్తా అన్నారు. వాటిని ఇవ్వాలని కోరుతున్నాం. కానీ గత 11 నెలల్లో వీళ్లు చెప్పిన దానికి చేసిన దానికి ఎంత తేడా ఉందో?ఏం మార్పు వచ్చిందో ఒక్కసారి ఆలోచించాలని ఆటో అన్నలను కోరుతున్నాని కేటీఆర్ పేర్కొన్నారు. రైతులు, నేత కార్మికులు, ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలు ఈ ప్రభుత్వం వచ్చాక ప్రారంభ మయ్యాయి.ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తుందని ఎప్పుడూ అనుకొలేదన్నారు. శాసన సభలో ఆత్మహత్యలు చేసుకున్న వారి పేర్లతో సహా మేము చెప్పాం. వాళ్ల కుటుంబాలను కూడా ఆదుకోలేదు. ఉచిత బస్సు ప్రయాణానికి మేము వ్యతిరేకం కాదు. కానీ మీరు ఆటో



డ్రైవర్లకు ఇస్తా అన్న నెలకు వెయ్యితో పాటు రూ. 5 వేలు నెలకు ఇవ్వాలని కోరుతున్నా. ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డును వచ్చే శాసనసభ సమావేశాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించాలి. థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్‌ను ఆటో డ్రైవర్లు కావాలని కోరుతున్నారు. ప్రభుత్వం ఈ డిమాండ్‌ను నేరవేర్చాలి. మా ప్రభుత్వం తెచ్చిన ఇన్సూరెన్స్‌ను తీసివేసే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. అది సరికాదు. కేంద్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇబ్బంది పెట్టేలా చట్టం చేసింది. అది కూడా రద్దు చేయాలి. గతంలో కాంగ్రెస్ పార్టీ మీకు చాలా హామీలు ఇచ్చి?మీ నోట్లో మట్టి కొట్టింది. రాహుల్ గాంధీ చెప్పిన తియ్యని, కమ్మని మాటలు గుర్తు చేసుకోవాల్సిన అవసరముంది అని కేటీఆర్ పేర్కొన్నారు. ఆటో డ్రైవర్లు ఇక్కడకు ఎక్కువ మంది రాకుండా పోలీసులు ప్రయత్నం చేశారు. దయచేసి పోలీసులు అలా చేయవద్దు. ఎందుకంటే మిమ్మల్ని మీతోనే కొట్టించే పరిస్థితి తీసుకువచ్చారు. పోలీసులు డ్యూటీలు చేయండి. కానీ పేద వాళ్ల పట్ల దయతో ఉండండి. సెక్యూరిటీ లేకుండా బయటకు వెళితే రేవంత్ రెడ్డిని తన్నే పరిస్థితి ఉంది. అందుకే ఆయనకు భయం పట్టుకుంది. నల్గొండలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఉన్న కాంగ్రెస్ పార్టీ సభలో కాంగ్రెస్ నాయకుడే మనం బయటకు వెళితే తన్నే పరిస్థితి ఉందని చెప్పాడు. మనం ఇచ్చిన హామీలు ఒక్కటి నెరవేర్చలేదని చెప్పాడు. రేవంత్ రెడ్డికి పోలీసుల మీద కూడా నమ్మకం లేక సెక్యూరిటీలో నుంచి బెటాలియన్ పోలీసులను తీసేశారు. నిరుద్యోగులు, రైతులు, వృద్ధులు, మహిళలు అందరినీ కాంగ్రెస్ మోసం చేసిందని కేటీఆర్ మండి పడ్డారు. ఎన్ని కేసులు పెట్టినా, జైల్లో పెట్టినా సరే ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల కోసం పోరాడతాం. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని మనం కోరుతున్నాం. కార్మికుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం అందరూ కలిసి పోరాటం చేయాల్సిన అవసర ముంది. మీ తరఫున శాసనసభలోనూ మేము పోరాటం చేస్తాం. మీడియా కూడా భయపడకుండా పోరాటం చేసే వాళ్ల సమస్యలకు మద్దతుగా నిలవాలని కోరుతున్నానని కేటీఆర్ తెలిపారు.

## ఆహార కల్తీని ఉపేక్షించబోం..

(మొదటి పేజీ తరువాయి)

ఇటీవల ఆహారకల్తీపై వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే వారిని ఉపేక్షించబోమని మంత్రి హెచ్చరించారు. నగరంలోని వెంగళరావు నగర్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్‌లో ఫుడ్ సేఫ్టీ విభాగం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఫుడ్ సేఫ్టీ విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం.. వ్యాపారం చేసుకునే వారికి ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. వసతి గృహాల్లో పిల్లలకు మంచి భోజనం పెట్టకుండా ఇబ్బంది పెట్టేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పెరిగిన హోటళ్ల సంఖ్య, జనాభాకు అనుగుణంగా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ల సంఖ్యను పెంచనున్నట్టు మంత్రి ప్రకటించారు.ఫుడ్ సేఫ్టీ విభాగం కమిషనర్ ఆర్‌వి కర్ణన్, ఐపీఎం డైరెక్టర్ శివలీల, జీహెచ్‌ఎంసీ అధికారులు కార్యక్రమంలో పాలొ న్నారు. ఈ సందర్భంగా కొంత మంది స్ట్రీట్ ఫుడ్ వెండర్లకు ఎఫ్‌ఎస్-ఎస్‌ఏఐ లైసెన్సులు, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు అందించారు.



## భారత్ మాల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయండి: కలెక్టర్ సంతోష్

**గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 5(నమస్తే ఉదయం):** భారత్ మాల రోడ్డు నిర్మాణపు పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్. మంగళవారం గట్టు మండలోని తప్పెట్ల మోరుసు, అరగిద్ద గ్రామంలో భారత్ మాల నిర్మాణ పనులను జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు, అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా హైవే అథారిటీ అధికారులతో రహదారి నిర్మాణం సంబంధిత భూముల వివరాలను, భారత్ మాల రహదారి మ్యాపింగ్ ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రహదారి నిర్మాణంలో భాగంగా రైతుల భూములకు సర్వీస్ రోడ్లు, కనెక్టివిటీ ఏర్పాటు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను పరిగణనలోకి తీసుకోని సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేసి రైతులకు అవసరమైన కనెక్టివిటీ అందిస్తామని అన్నారు. నిర్మాణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సరిత రాణి, ఎన్.హెచ్.ఎ.ఐ ఇంజినీర్ సురేందర్, సంబంధిత అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రంగాపూర్ గ్రామానికి రాక

**నందిగామ, నవంబర్ 5(నమస్తే ఉదయం):** నందిగామ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో రాహుల్‌గాంధీ ఆదేశాల మేరకు రేపు ఉదయం 9:30 గంటలకు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమక్షంలో సమగ్ర కుల గణన ద్వారా ఇంటింటి సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల విధంగా కుల గణన చేసి ఎన్‌రోల్‌మెంట్ అధికారులతో ప్రతి ఇంటికి గడపకి త్వరలోనే వెళ్లి సమగ్ర సర్వేఅంశాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు, కార్యకర్తలు వచ్చి విజయోత్సవం చేయాలని తెలిపిన తాజా మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, నందిగామ సింగిల్విండో చైర్మన్ తోట



రాజగోపాల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరసింహ యాదవ్, మాజీ ఎంపిటిసిలు కుమారస్వామి గౌడ్, రంగాపూర్ మాజీ సర్పంచ్ ఏనుగొండ రమేష్ గౌడ్, రంగాపూర్ మాజీ ఎంపీటీసీ నవపేట్ రవీందర్ గౌడ్, మాజీ డైరెక్టర్ జింకల నాగేందర్, మాజీ ఉప సర్పంచ్ తోట మహేందర్, మాజీ ఉపసర్పంచ్ జింకల చంద్రశేఖర్, శీను నాయక్, ఆకుల జ్ఞానేశ్వర్ జింకల జంగయ్య, మాజీ వార్డ్ నెంబర్ కల్వకుల్ శేఖర్ గౌడ్, కే పాండు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు నవపేట్ శ్రీనివాస్ గౌడ్, రామస్వామి చందు, తోట మైపాల్, టి శివకుమార్, పి రాధాకృష్ణ గౌడ్, కల్వకోల్ సుదర్శన్ గౌడ్, కల్వకోల్ హనుమంతు గౌడ్, జింకల జంగయ్య, నవపేట్ అజయ్ గౌడ్, టి రమేష్, బి నరసింహ, మొముల రాజు లు తెలిపారు.

## శివారంపల్లి ఉపాధ్యాయురాలికి ఘనసన్మానం..

**రాజేంద్రనగర్, నవంబరు 5(నమస్తే ఉదయం):** శివరాంపల్లి ఉన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయురాలు రూపాదేవి పీహెచ్ డీ విజయవంతంగా పూర్తిచేసి డాక్టర్ రెట్ సాధించినందుకు గానూ శివారాంపల్లి ఉపాద్యాయ బృందం మంగళవారం ఘనంగా సన్మానించారు. ఉపాద్యాయురాలు రూపాదేవికి అభినందనలు తెలియజేసారు. ఈ



రూపాదేవిని సన్మానిస్తున్న సహచర ఉపాధ్యాయులు

సందర్భగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్ మాట్లాడుతూ, ఉన్నత చదువు చదువుతో పాటు సకల కళలు కలిగి శ్రమించి పని చేసేతత్వం కలిగిన రూపాదేవి మా పాఠశాలకు రావడం మా విద్యార్థుల అదృష్టం' అనీ తెలియజేశారు. పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పడమటి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ తనకు తెలిసి పాఠశాల ఈ నలబై ఏళ్ల చరిత్రలో డాక్టరేట్ సంపాదించిన టీచర్లు రాలేదని, రూప దేవి నుంచీ విద్యార్థులకు స్ఫూర్తి పొంది తామూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలనీ విద్యార్థులను కోరారు. సన్మాన గ్రహీత రూపాదేవి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ 'విద్యార్థికి ఓపికను, కష్టపడే నైజం అలవర్చుకోవాలని. తెలివిని చెడు విషయాల కోసం ఉపయోగిస్తే స్వంత నాశనం తో పాటూ సమాజ నాశనానికి కారకులం అవుతామని, మంచి మార్గం కోసం ఉపయోగించి సక్సెస్ బాటలో నడవాలని' హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీకి ఘన స్వాగతం పలికిన ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు యుగంధర్ రెడ్డి

**కూకట్‌పల్లి, నవంబర్ 5 (నమస్తే ఉదయం):** రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో ప్రారంభించనున్న కులగణనపై ప్రజలు, మేధావులు, వివిధ సామాజిక వర్గాల వారి సలహాలు, సూచనలు స్వీకరించడానికి హైదరాబాద్ బోయిన్ పల్లి (గాంధీ ఐడియాలజీ సెంటర్) లో నిర్వహించనున్న కులగణన సంప్రదింపుల సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొంటున్న ఏఐసీసీ అగ్రనేత, లోక్ సభ విపక్ష నేత రాహుల్ గాంధీకి బోయిన్ పల్లి (చిన్న తోకట) వద్ద కూకట్ పల్లి



నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్, ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, కూకట్ పల్లి ముఖ్యనాయకులతో ఘన స్వాగతం పలికారు.



ఆలయంలో ధ్వజమైన విగ్రహాలు

### శంషాబాద్ ఎయిర్ పోర్టు కాలనీ హనుమాన్ దేవాలయంలో

# నవగ్రహ విగ్రహాల ధ్వంసం...

### శంషాబాద్‌లో ఉద్రిక్తత

### భారీ బందోబస్తు ఏర్పాటు చేసి స్వయంగా పర్యవేక్షించిన డిసిపి రాజేష్

### ఇది ప్రభుత్వ వైఫల్యం: ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి.

### సంయమనంతో ఉండాలి : ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.


### పథకం ప్రకారమే దాడులు :బుక్కా వేణుగోపాల్

### బుధవారం శంషాబాద్ బందుకు వీహెచ్‌పి పిలుపు



ఆలయ ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**శంషాబాద్,నవంబర్ 5( నమస్తే ఉదయం):** శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎయిర్ పోర్ట్ కాలనీలోని హనుమాన్ దేవాలయం ఆవరణలో ఉన్న నవగ్రహ విగ్రహాలను దుండగులు ధ్వంసం చేశారు. మంగళవారం తెల్లవారుజామున 5 గంటల ప్రాంతంలో గుర్తుతెలియని దుండగులు విగ్రహాలను ధ్వంసం చేశారు. విషయము ఒకసారి బయటికి వెల్లడి కావడంతో ఈ ప్రాంతంలో తీవ్ర ఉధృత నెలకొన్నది. వెంటనే స్థానికులు పెద్ద సంఖ్యలో గుడి ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న బిజెపి. విశ్వహిందూ పరిషత్. బజరంగ్దళ్. పార్టీల నాయకులతో పాటు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కూడ అక్కడికి వచ్చి పరిస్థితిని పరిశీలించారు. విషయం తెలిసిన వెంటనే శంషాబాద్ పరిస రాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలి వస్తుండడంతో అప్రమత్తమైన పోలీసులు సంఘటన జరిగిన దేవా లయం పరిసర ప్రాంతాలను దిగ్బంధం చేశారు. దేవాలయం వద్దకు ఎవరు వెళ్లకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎయిర్ పోర్ట్ కాలనీ. కోత్వాలు గూడ నుండి రాకపోకలు సాగించే వారికి ప్రత్యా మ్నాయ మార్గం ద్వారా వెళ్లాలని సూచిం చారు. వందల సంఖ్యలో వచ్చిన పోలీసులు దేవాలయ పరిసర ప్రాంతాలకు బయట నుండి ఎవరు రాకుండ అడ్డుకున్నారు . పెద్ద ఎత్తున గుమిగూడిన ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆందోళనతో ఉదిరిక్తత. దుండగులు



ఆలయం ముందు బైఠాయించి ఆందోళన చేస్తున్న హైందవ నాయకులు

విధ్వంసం సృష్టించిన దేవాలయం వద్ద కాలనీవాసులతోపాటు శంషాబాద్ ప్రజా ప్రతినిధులు ఆందోళనకు దిగారు. మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్. కౌన్సిలర్లు అమృత సుధాకర్ రెడ్డి. మేకల వెంకటేష్. పుష్పలత బుచ్చిరెడ్డి. కోనమోల్ల శ్రీనివాస్. శ్రీకాంత్ రెడ్డి. స్థానిక నాయకులు తోట రాములు. సురేష్ గౌడ్. కొత్త కాపు రాజిరెడ్డి శ్యాంసుందర్ తదితరులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. దీంతో ఈ ప్రాంతంలో ఉద్రిక్తత నెలకొన్నది.

సంఘటన స్థలాన్ని పరిశీలించిన చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అన్నారు . ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సంఘటన స్థలాన్ని సందర్శించిన అనంతరం మాట్లాడుతూ ప్రజలు శాంతియుతంగా ఉండాలని సూచిం చారు. సంఘటనకు బాధ్యులైన వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి. నార్సింగ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ ప్రేమ్ రాజ్ యాదవ్. బుక్క వేణుగోపాల్. బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు చేవెళ్ల మహేందర్. చింతల నందకిషోర్ . . ముదిరాజ్ సంక్షేమ సంఘం కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్. శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శేఖర్ యాదవ్. పి సి సి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు నరేందర్ తదితరులు సంఘటన స్థలాన్ని పరి శీలించారు. అనంతరం విశ్వహిందూ పరిషత్ నాయకులు హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై అంబేద్కర్ విగ్రహం వద్ద రాస్తా రోకో నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతి రేకంగా నినాదాలు చేస్తూ ప్రభుత్వం దిష్టి బొమ్మను దగ్ధం చేశారు.

**నేడు బందుకు పిలుపు.**

ఎయిర్పోర్ట్ కాలనీలో జరిగిన విద్వాన్ సంఘ టనకు వ్యతిరేకంగా బుధవారం శంషాబాద్ బంద్ నిర్వహిస్తున్నట్లు విశ్వహిందూ పరిషత్ నాయకులు ప్రకటించారు. వ్యాపారస్తులు విద్యా సంస్థలు స్వచ్ఛందంగా బంద్కు సహక రించాలని కోరారు.

## మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

### - సంఘం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి

**రాజేంద్రనగర్, నవంబరు 5(నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని మండల ఏఐటియుసి కార్యదర్శి టి ఆనంద్ ఆధ్వర్యంలో మున్సి పల్ కార్మికుల సమావేశం దుర్గా కన్వెన్షన్ దగ్గర నిర్వహించడం జరిగింది.

ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాప్ & ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరు కావడం జరిగింది.

ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ... మున్సిపల్లో అన్ని విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలన్నారు. భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని చెప్పడం జరిగింది. రాష్ట్రాలలో ఎక్కడ కూడా అమలు చేయడం లేదు తెలంగాణ రాష్ట్రంలో సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు. కార్మికుల అందరిని పర్మినెంట్ చేసేంతవరకు కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు కూడా పెంచాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్మికులకు క్యాజువల్ లీవ్ లు అమలు చేయాలన్నారు. అదేవిధంగా జాతీయ పండుగ సెలవుల్ని ఇవ్వాలన్నారు. పారిశు




కార్మికుల వేతనాలు పెంచాలని ఆందోళన చేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

ద్ధ్యం పనులు చేస్తున్నటువంటి కార్మికులని చిన్న చూపు చూస్తు న్నారని ఆవేదన చెందారు. రాష్ట్రంలో మంత్రులు , ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధిలు, అధికారులు వస్తున్నారంటే ముందుగా మున్సిపల్ కార్మికుల చేత అని పనులు చేయిస్తారన్నారు. అలాంటి కార్మికులకు కనీస వేతనాలు ఇంప్లిమెంట్ చేయక పోవడం మరియు దారుణం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు.

మైలార్ దేవ్ పల్లి డివిజన్ లిమున్సిపల్ సంగం కమిటీని జిల్లా ప్రధాన కార్యదర్శి జైపాల్ రెడ్డి 21 మందితో కమిటీని ప్రతిపాదించడం జరిగింది. కార్మికులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు: వై సాయిలు , ఉపాధ్యక్షులు: శేఖర్ , పెంటయ్య , సంతోష , చంద్రయ్య , ప్రధాన కార్యదర్శి: ఏ రాజు , సహాయ కార్యదర్శిలు: రంజిత్ , ఉషారాణి , మహేష్ , కౌన్సిల్ సభ్యులు: శ్యామలమ్మ , రాజు , శంకరమ్మ , మోహన్ , ఐలేష్, యాదమ్మ , దేవేందర్, రాములమ్మ, నరేందర్, స్వరూప, రమేష్, కే లక్ష్మి , అందర్నీ ఎన్నుకోవడం జరిగింది.



సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీసీ ఉద్యోగ సంఘం ప్రతినిధులు

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి బీసీ ఉద్యోగుల పాలాభిషేకం

**రాజేంద్రనగర్, నవంబరు 5(నమస్తే ఉదయం):**
ఆచార్య జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంకి బడుగు బలహీన వర్గాల వ్యక్తుని వైస్ ఛాన్సలర్ డాక్టర్ జానయ్య ని నియమించినందుకు సీఎం రేవంత్ రెడ్డి కి బీసీ ఉద్యోగుల సమక్షంలో భారీ సంఖ్యలో ఉద్యోగులు పాల్గొని సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటి నుండి బీసీలకు పెద్ద పేట వేస్తున్నారని బిసి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బిక్షపతి హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బిక్షపతి ప్రధాన కార్యదర్శి దశరథ్, రమేష్ ,కృష్ణ, సంతోష్ ,జనార్దన్, మహిళా ఉద్యోగులు,నాన్ టీచింగ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎం శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల ధర్మయుద్ధ
# సభకు తరలిరండి

**కొత్తకోట, నవంబర్ 5(నమస్తే ఉదయం):**
మహబూబ్ నగర్ పట్టణంలో గురువారం జరగనున్న మాదిగల ధర్మ యుద్ధ మహాసభకు మాదిగలు, మాదిగ ఉపకులాలకు చెందిన యువతి, యువకులు, వివిధ రాజకీయ పార్టీలలో ఉన్న మాదిగ సోదరులు, మాదిగ ఉద్యోగులందరూ పెద్ద సంఖ్యలో తరలిరావాలని కొమ్ము చెన్నకేశవులు మాదిగ,జిల్లా దండోరా అధ్యక్షులు, గంధం గట్టన్న మాదిగ రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారు.



కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని ఎస్సీ కాలనీలో సోమవారం జరిగిన సన్నాహక సమావేశానికి చెన్నకేశవులు, గట్టాన్నలు ముఖ్య అతిథులుగా పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మాదిగల ధర్మ యుద్ధ మహాసభను విజయవంతం చేసి, మాలలపక్షపాతిగా మారిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కనువిప్పు కలిగే విధంగా చేయాలని అన్నారు.

వర్గీకరణను తక్షణమే అమలు చేస్తానని అసెంబ్లీ సాక్షిగా చెప్పి, మాట మార్చి, వర్గీకరణను అమలు చేయకుండానే, ఉద్యోగాల భర్తీ చేస్తూ మాదిగలకు తీరని ద్రోహం చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి తీరును తన సొంత జిల్లాలోనే ఎండగట్టాలని సంకల్పించిన మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ,కు మద్దతు తెలుపుతూ, వేలాదిగా మాదిగలు తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొమ్ము భరత్ భూషణ్, మిషేక్, కిరణ్,నవీన్ కుమార్, ప్రవీణ్ కుమార్, ప్రియదర్శనం, క్రాంతి కుమార్,నాగరాజు,శాస్త్రి, కండక్టర్ జయపాల్, దివాకర్,సురేష్, జే.రమేష్, సంజీవు, యాకోబు,రాజు, పెయింటర్ కృపయ్య, రాజేష్, మేస్త్రి రాములు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవ చేయడంలో లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుండడం అభినందనీయం

## బాలానగర్ లైన్స్ క్లబ్‌లో అదనపు గదులకు భూమి పూజ చేసిన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ...

**కూకట్‌పల్లి, నవంబర్ 5 (నమస్తే ఉదయం):**
ప్రపంచవ్యాప్తంగా లైన్స్ క్లబ్ సేవలు అవసరమైన ప్రతి సందర్భంలోనూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నాయని బహుశా ఇలాంటి సంస్థ ప్రపంచంలోనే మరొకటి లేదని



కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. బాలానగర్ డివిజన్ పరిధిలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన హాస్పిటల్ నూతన గదులకు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బండి రమేష్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఎక్కడైనా ప్రజలు ఆపద సమయంలో ఉంటే తన ఆపన్న హస్తాన్ని ఇచ్చి లైన్స్ క్లబ్ ఆదుకుంటుందన్నారు.

ప్రజలకు సేవ చేయడంలో లయన్స్ క్లబ్ ముందుంటుందన్నారు. జబ్బు వచ్చిన తర్వాత చికిత్స తీసుకునే కంటే ఆ జబ్బు రాకుండా చూసుకోవడం మంచి పరిణామని రమేష్ పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ సేవలు గ్రామాల్లోకి సైతం వెళ్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, పులి శివకుమార్ గౌడ్, కొప్పిశెట్టి దినేష్ కుమార్, గంధం రాజు, సంజీవ, బాలానగర్ డివిజన్ ప్రెసిడెంట్ మధు గౌడ్, బాల నరసింహ, అనిల్, నరేందర్ భరత్ తదితరులు పాల్గొన్నారు.





సి డి ఎస్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డిని సన్మానిస్తున్న సంఘం ప్రతినిధులు, బాదం వెంకటేశ్వర్లు సన్మానిస్తున్న సంఘం నాయకులు

## సీ.డీ.సీ చైర్మన్,కురుమూర్తి దేవస్థానం
# డైరెక్టర్‌లను సన్మానించిన కొత్తకోట సాగర యూత్

**కొత్తకోట, నవంబర్ 5(నమస్తే ఉదయం):**
కొత్త కోట మున్సిపల్ కేంద్రంలో మంగళవారం సాగర ఉప్పర యువజన సంఘం ఆధ్వర్యంలో చెరుకు అభివృద్ధి సంస్థ (సీడీసీ) చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి (గొల్ల బాబు)ని శ్రీ కురుమూర్తి దేవస్థానం పాలక మండలి సభ్యులు బాదం వెంకటేశ్వర్లు, భారతి లక్ష్మి నారాయణ, లను కొత్తకోట సాగర యూత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగిందని తెలిపారు .ఈ కార్యక్రమం లో జిల్లా కోశాధికారి కురుమూర్తి సాగర్, ఉమ్మడి జిల్లా యూత్ మాజీ అధ్యక్షులు నరేంద్ర సాగర్, పట్టణ అధ్యక్షులు యస్ పి సురేష్ సాగర్, ప్రధాన కార్యదర్శి పి వినోద్ సాగర్, కోశాధికారి సి కురుమూర్తి, కె రమేష్ సాగర్, కె కృష్ణ, పి రాము, పి వినోద్ కుమార్, కేవీకె శ్రీను, కరెంట్ రవి, పి రామాంజనేయులు, చీర్ల రాజు, పి విజయ్ సాగర్, పి రవి సాగర్, ఫోటో స్టూడియో రాజు, జిన్నారం కృష్ణ, చీర్ల రమేష్ (బుక్ సెంటర్) తదితరులు పాల్గొన్నారు.



కురుమూర్తి దేవస్థానం సభ్యులకు భారతి లక్ష్మి నారాయణను సన్మానిస్తున్న సంఘం ప్రతినిధులు

# సీఈఐఆర్ ద్వారా మొబైల్ రికవరీ శాతంలో రాష్ట్రంలో 5 వ స్థానంలో జోగులాంబ గద్వాల్ జిల్లా పోలీసులు

## - అభినందించిన రాష్ట్ర డిజిపి జితేందర్

**గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 5(నమస్తే ఉదయం):**
దొంగిలించన, పోగొట్టుకున్న సెల్ ఫోన్ల రికవరీ లో జోగులాంబ గద్వాల్ జిల్లా పోలీసులు ఉత్తమ ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్ర గౌరవ డీజీపీ డాక్టర్ జితేందర్ చేతుల మీదుగా మంగళ వారం ప్రశంసా పత్రం అందుకున్నారు. జిల్లా పరిధిలో ఏప్రిల్ - 2023 నుండి అక్టోబర్ - 2024 వరకు జిల్లా వ్యాప్తంగా గా 948 సెల్ ఫోన్లను గుర్తించి స్వాధీనం చేసుకొని సెల్ ఫోన్ యజమానులకు అందజేశారు. సెల్ ఫోన్లను గుర్తించి రికవరీ చేయడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్, జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావుని ,జిల్లా పోలీసు అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించినారు. ఈ ప్రశంసా పత్రాన్ని డిజిపి ఐటీ సెల్ ఇంచార్జి ఎస్సై రజిత కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్ పి శ్రీనివాసరావు మాట్లాడుతూ... సెల్ ఫోన్ దొంగతనాల నుండి విముక్తి కల్పించడానికై డిపార్ట్మెంట్ ఆఫ్ టెలీ-కమ్యూనికేషన్ సి.ఇ.ఈ.ఆర్ పోర్టల్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఈ పోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందన్నారు.

ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సి.ఇ.ఐ. ఆర్ పోర్టల్ నందు బ్లాక్ చేసి, సంబంధిత పోలీసు స్టేషన్లో సమాచారం ఇవ్వాలని ఎస్పీ ప్రజలకు సూచించారు. సీఈఐఆర్ ద్వారా ఎక్కువ మొత్తంలో మొబైల్ రికవరీ చేసి జిల్లా



ను 5వ స్థానంలో నిలిపిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్ పి టి శ్రీనివాస రావు అభినందించారు.

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం
# ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

## - జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంట కవితా దేవి

**గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 5(నమస్తే ఉదయం):**
బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, పిల్లలు చదువుకొనేలా ప్రోత్సహించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంట కవితా దేవి అన్నారు..మంగళవారం గద్వాల మండలంలోని గుంటిపల్లి, రేకులపల్లి గ్రామాల్లో బాల కార్మిక వ్యవస్థను నియంత్రించేందుకు పత్తి, మిరప పొలాల్లో ఆమె ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి చిన్నారికి విద్య చాలా అవసరం, చిన్న వయసులోనే పని చేయడం కాకుండా పాఠశాలలో ఉండి భవిష్యత్తును నిర్మించుకోవాలని అన్నారు. పర్యటనలో భాగంగా పంట పొలాల్లో 18 ఏళ్ల లోపు వయసున్న చిన్నారులు పనిచేస్తున్నట్టు గుర్తించారు. వెంటనే వారి వివరాలు



విద్యార్థులతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంట కవితా దేవి

సేకరించి, పరిస్థితులను సమీక్షించారు. చిన్నారులు పని చేయడం కాకుండా విద్యను కొనసాగించడం అత్యవసరం అని అన్నారు. చిన్నారులను గుంటిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చేర్పించారు. ప్రధాన పాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ పెద్దలతో కలిసి బాల్య కార్మికత్వం వల్ల విద్యను వదిలివేస్తున్న చిన్నారుల సమస్యలపై చర్చించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను పంట పొలాల్లో, పత్తి లేదా ఇతర కంపెనీలలో పనిచేయడానికి పంపకూడదని అన్నారు. బాల్య కార్మికులను నియమించడం చట్టవిరుద్ధమని, ఇలాంటి సందర్భాలలో చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. బాల్య కార్మికత్వాన్ని నివారించేందుకు ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. అనంతరం పాఠశాలలో అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో లేబర్ ఆఫీసర్ సీనియర్ అసిస్టెంట్ అబ్రహం, అడ్వకేట్ రాజేందర్, గద్వాల్ రూరల్ పోలీసులు, తదితరులు కూడా పాల్గొన్నారు.

# దేవాలయాలపై జరుగుతున్న దాడులను ఖండించిన ఎంఐఎం

## నిందితులను కఠినంగా శిక్షించాలి

## - ఎమ్మెల్సీ రహమత్ బేగ్

**రాజేంద్రనగర్,నవంబర్ 04(నమస్తే ఉదయం):**
దేవాలయాలపై జరుగుతున్న వరుస దాడులను రాజేంద్రనగర్ ఎంఐఎం ఇన్చార్జ్, ఎమ్మెల్సీ రహమత్ బేగ్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కాలనీ హనుమాన్ దేవాలయంలోని నవగ్రహాలపై దుండగులు దాడి చేసి ధ్వంసం చేయడం హేయమైన చర్యగా పేర్కొన్నారు.ఎంఐఎం అధినేత అసలుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు దేవాలయాలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ మంగళవారం సులేమాన్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నవాజ్ నివాసం లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రహమత్ బేగ్

సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ మధ్య తరచూ దేవాలయాలపై జరుగుతున్న దాడుల కారణంగా రాష్ట్రం లో శాంతియుత వాతావరణం లేకుండా పోతుందన్నారు. దేవాలయాలపై జరుగుతున్న దాడులను అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. హిందూ, ముస్లిం, సిక్ అందరం ఒక్కటే అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న హిందూ దేవాలయాలు, మసీదులు, చర్చిలు ఉన్న చోటా సీసీ కెమెరాల నిఘాను మరింత రెట్టింపు చేయాలని అన్నారు.

నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సులేమాన్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నవాజ్ భాయ్, ఎంఐఎం సీనియర్ నాయకుడు మహమ్మద్ ముర్తుజా అలీ లు పాల్గొన్నారు.

Printed and Published MEKALA DAMODAR REDDY on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy,Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. Editor: M.Damodhar Reddy. "RNI. Title- Code: TELTEL/2023/87699. Cell: 9492148733